

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 8 డిసెంబర్ 2025






## పంచాయతీ కార్యదర్శి మాజాకా..!

### విధులకు డుమ్మా..

- ప్రశ్నించిన అధికారిపై తిరుగుబాటు
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో అనాసక్తి
- హాజరు పట్టికలో వేరొకరితో సంతకాలు..
- కార్యదర్శి పై క్రమశిక్షణ చర్యలకు జిల్లా అధికారులకు ఫిర్యాదు..

ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన పంచాయతీ అధికారి ఇవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ విధులకు డుమ్మా కొట్టిన కార్యదర్శిని ప్రశ్నించిన జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారిని బెదిరించిన పంచాయతీ కార్యదర్శి ఉదంతం వెలుగు చూసింది. జి ఎస్ డబ్ల్యూఎస్ అధికారి వివరాల మేరకు ఇలా.. **వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**

వెదురుకుప్పం మండలం జక్కిదన సచివాలయం కార్యదర్శి బాలకృష్ణ ఎటువంటి సమాచారం చేరవేయకుండా విధులకు డుమ్మా కొడుతున్న విషయాన్ని పంచాయతీ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని గ్రామ సచివాలయం వార్డ్ డెవలప్మెంట్ అధికారి(జి ఎస్ డబ్ల్యూ ఎస్) నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, జక్కిదన సచివాలయాన్ని తనిఖీ మిగతా 5లో..

## యాదమరి రెవెన్యూశాఖలో పైసలిస్తేనే పనులు

- అవినీతి విఆర్‌ఓలపై జిల్లాకలెక్టర్‌కు ప్రజాసమస్య పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తామంటున్న బాధితులు
- విఆర్‌ఓలపై చర్యలు తీసుకోవాలి..
- భాదితులు: టి.రమ్య, ఆర్.గాయత్రిలు విజ్ఞప్తి

**ఐరాల, మేజర్‌న్యూస్:** జిల్లాప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కరువై నందున గ్రామీణ ప్రాంతంలో తమ అనుభవం లో ఉన్న గ్రామ కంఠం ఇంటి స్థలానికి పట్టా మంజూరు చేయాలంటే 10 వేల రూపాయలు ఇవ్వాలని , పొజిషన్ సర్టిఫికేట్ కావాలంటే 5 వేల రూపాయలు మాముళ్ళు ఇవ్వాలని విఆర్‌ఓలు డిమాండ్ చేసిన సంఘటన చిత్తూరు జిల్లా యాదమరి మండలంలోని జరిగింది. భాదితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యాదమరి మండలం వరదరాజులు పల్లి గ్రామ పంచాయతీ సంత గేటు వద్ద స్థిర నివాసం ఉన్న ఎరుకుల కులానికి చెందిన యం.శరవణ భార్య టి.రమ్య కు చెందిన గ్రామ కంఠం రెండు సెంట్లు విస్తీర్ణం స్థలానికి పట్టా మంజూరు చేయాలని వరదరాజు లు పల్లి విఆర్‌ఓకు దరఖాస్తు చేసుకోని మూడు నెల లు గడుస్తున్నా ఇంటి పట్టా మంజూరు చేయాలంటే 10 వేలు రూపాయలు ఇస్తేనే ఇంటి పట్టా మంజూరు చేస్తానని విఆర్‌ఓ డిమాండ్ చేస్తున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తంచేశారు. మిగతా 2లో..



- పదివేలు ఇస్తే ఇంటి పట్టా
- ఐదు వేలు ఇస్తే పొజిషన్ సర్టిఫికేట్
- విలేజ్ రెవెన్యూ అధికార్లు డిమాండ్



8లో

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



## కురుబల అభివృద్ధిపై చంద్రన్న దృష్టి..

- కురుబ కులస్తులకు మంత్రి పదవిచ్చిన ఘనత టిడిపిదే.. రాష్ట్ర మంత్రి సవిత
- కెలవతిలో ఏ ప్రోగ్రాం చేసిన మొదట నాకు అండగా నిలిచేది కురవస్తులే.. ఎమ్మెల్యే అమర్
- పాల కలశాలతో ఊరేగిన కురబలు
- కనకదాస విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే అమర్,మంత్రి సవిత

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట రాష్ట్రంలోని కురబల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారిం చారని రాష్ట్ర మంత్రి సవిత తెలిపారు.మండల కేంద్రమైన వి.కోటలో ఆదివారం నిర్వహించిన శ్రీ కనకదాసు జయంతి మహెూత్సవ కార్యక్రమానికి మంత్రి సవిత,స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎగువ చెక్ పోస్ట్ నుండి లాంగ్ బజార్ మీదుగా పెద్ద ఎత్తున కురబ మహిళలు పాల కలశాలను తలపై మిగతా 5లో..

## విద్యార్థులను చితకబాదిన కీచక ఉపాధ్యాయుడు

- ఏకలవ్య పాఠశాలలో ఉపాధ్యాయుడి దాష్టికం
- చిన్నపిల్లలపై వైస్ ప్రిన్సిపల్ అరుణ్ ప్రతాపం

5లో..



## యాదమరి రెవెన్యూశాఖలో పైసలిస్తేనే.. పనులు

మొదటిపేజీ తరువాయి





తాము చాలా నిరుపేద కుటుంబానికి చెందిన వారమని కూలీ జీవనం తో కుటుంభ ఫోషన సాగుతుందని బ్రతిమాలిన వి ఆర్ ఓ కరుణించ లేదన్నారు. అదేవిదంగా యాద మరి మండలం కట్టకిందపల్లి గ్రామంలో నివాసం ఉన్న ఆర్ చంద్ర మూర్తి భార్య ఆర్ గాయత్రి కి చెందిన గ్రామ కంఠం సర్వే నెంబరు 5/8 నందు ఉన్న స్థలానికి పొజిషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని కోరగా సభంధిత వి ఆర్ ఓ సురేష్ కోరగా పొజిషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలంటే 5 వేలు రూపాయలు ఇస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని డిమాండ్ చేశారని బాధితురాలు ఆందోళన వ్యక్తంచేశారు. వి ఆర్ ఓలు అడిగినంత డబ్బులు ఇవ్వ లేదని సర్టిఫికెట్లు ఇవ్వలేదని బాధిత రాలులు కంటితడి పెట్టుతున్నారు. కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టరు స్పందించి మాకు ఇంటి పట్టా లు ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని భాదిత రాలు లు టి.రమ్య, ఆర్ గాయత్రి లు కోరుతున్నారు.

## పోస్టర్ ప్రజెంటేషన్‌లో మహిళా వర్సిటీకి ప్రథమ బహుమతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విజయవాడ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వేదికగా గత రెండు రోజులుగా పాటు జరిగిన ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ రీజినల్ మీట్ లో పోస్టల్ ప్రజెంటేషన్లో మహిళా వర్సిటీకి మొదటి బహుమతి రావడం గర్వకారణం అని విసి ఉమ తెలిపారు. ఏఐసిటిఈ, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో జరిగిన ఈ రీజినల్ మీట్‌లో ఏపీ లోని వివిధ విశ్వవిద్యాలయాలు, వివిధ కళాశాలలు పాల్గొని తమతమ ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్స్ పై పోస్టర్ ప్రెజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విశ్వవిద్యాలయం నుండి ఐఐసీ మెంబర్స్ డాక్టర్ అనిత, డాక్టర్ రమజ్యోతి పాల్గొని పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. ఇందులో మహిళ యూనివర్సిటీకి మొదటి బహుమతి లభించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ఎన్.రజిని, ఐఐసీ కన్వీనర్ జి రజిత, వైస్ ప్రెసిడెంట్ ఆర్ నాగరాజు, సభ్యులను అభినందించారు.

## జాతీయ రహదారిపై అయ్యప్ప భక్తుల బస్సు బోల్తా

**చిల్లకూరు, మేజర్ న్యూస్** 16వ నంబర్ జాతీయ రహదారిపై రైటర్ సత్రం వద్ద బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఆదివారం వేకువజామున అయ్యప్ప స్వాములతో శబరిమల వెళుతున్న బస్ బోల్తా పడింది. ఈ సమయంలో బస్సులో 35 మంది భక్తులతో గుంటూరు నుండి శబరిమ లైకి వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముందు వెళుతున్న లారీ టైరు పంచర్ అవడంతో లారీ ఎడమవైపుకు రాగా ఎడమ వైపు వస్తున్న ట్రావెల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఐదు మంది భక్తులకు స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు తెలిపారు.



## శ్రీకాళహస్తి ఎంజీఎం విద్యాసంస్థలు సిల్వర్ జూబ్లీ వేడుకలకు దగ్గుబాటి పురందేశ్వరికి ఆహ్వానం

**- ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్లు డాక్టర్ గుడ్లూరు మయూర్ దంపతులు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం విద్యాసంస్థలు డైరెక్టర్లు డాక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య లక్ష్మి దంపతులు హైదరాబాద్ నందమూరి తారక రామారావు పుత్రిక కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత రాజమండ్రి లోక్ సభ ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరిని శ్రీకాళహస్తి ఎంజీఎం విద్యాసంస్థల సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ఎంజీఎం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్,ఐశ్వర్య దంపతులకు సిల్వర్ జూబ్లీ వేడుకలకు తప్పక హాజరు అవుతానని తెలియజేశారు. ఎంజీఎం విద్యాసంస్థలు సిల్వర్ జూబ్లీ వేడుకలు 2026 జనవరి నెలాఖరున జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంనకు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుమారుడు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా దగ్గుపాటి పురందేశ్వరి అతిథిగా,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణ శాఖ మంత్రి రాజానగరం మాజీ శాసనసభ్యులు శ్రీ పెందుర్తి వెంకటేష్ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కలిసిన చిత్తూరు జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఇర్షాద్



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలలో భాగంగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ వికలాంగుల అధ్యక్షులు షేక్ ఇర్షాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పై వరాల జల్లు కురిపించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి, తెలుగు దేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల సత్య సాయి జిల్లా అధ్యక్షులు నాగూర్ ఉమర్ (స్టాలిన్ ) తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ




**గూడూరు, మేజర్‌న్యూస్** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన నగదు చెక్కులను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 23 లక్షల 74 వేల 944 రూపాయుల- 35 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే గారిని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రెడ్డివారి గురవారెడ్డి భేటీ



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువరెడ్డి కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ పరిపాలన18 నెలలు కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సూపర్ సిక్స్ పథకాలు విజయవంతఅవడంపై వారి కృషిని అభినందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాలు రాజకీయ పరిస్థితులు సంబంధించిన పూర్తి వివరాలను నివేదిక రూపంలో అందించారు.

## నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## శ్రీ కాణిపాకం ఆలయ పాలకమండలి సభ్యుడుకి సన్మానం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** శ్రీ కాణిపాకం ఆలయ పాలకమండలి సభ్యుడుగా భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు పేరుమల్ సుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ప్రమాణ స్వీకారానికి హాజరై పాలక మండలి సభ్యుడు సుబ్బారెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండల మాజీ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ భక్తుడు శివ ప్రసాద్ ఆదివారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10, 01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ అధికారులకు విరాళం డీడీని అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు సదాశివరావు కూడా ఉన్నారు.

## ఏపీఎస్ ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

**- ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండా జేఎల్ఎం గ్రేడ్-2 లకు ఏపీ ఎస్ ఈ బి సర్వీసు రూల్స్ అమలు చేయాల్సింది అని రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ బాబు, రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు బొజ్జ హరి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుంచి జేఎల్ఎం గ్రేడ్ -2 లకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని విద్యుత్ ఉద్యోగులకు అమలవుతున్న సర్వీస్ రూల్స్ అమలు చేయకుండా ప్రమోషన్ లలో వివక్షత కు గురి చేస్తూ విద్యుత్ యాజమాన్యం జేఎల్ఎం గ్రేడ్ -2 ల పట్ల మొండిగా వ్యవహరిస్తుంది అని వారు విమర్శించారు. జి ఎల్ ఎం గ్రేడ్ -2 లుగా మాకు ఎలాంటి షరతులు లేని ఏపీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు పూర్తి స్థాయిలో చేయాలి, చేయాలని డిమాండ్ చేశారు.

## దయానందం మృతికి సంతాపం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చవట గుంట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త దయానంద మృతి పట్ల వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కిరణ్, వెదురు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గాంధీ, టిడిపి నాయకులు భాస్కర్, అర్జున్, రాజా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరును జిల్లా చేయాలంటూ రిలే దీక్షలు



**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరును జిల్లా కేంద్రం చేయాలని, లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని జేఏసీ కన్వీనర్ దశరథరామి రెడ్డి కోరారు. గూడూరు పట్టణంలోని గడియారం స్దంభం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో రిలే దీక్షలను ప్రారంభించారు. గూడూరును జిల్లా చేయాలంటూ గత కొద్ది రోజులుగా నియోజకవర్గ స్దాయిలో నిరసనలు జరుగుతున్నాయి. అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు తమ వంతు మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో భాగంగా పట్టణంలోని గడియారం స్దంభం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆదివారం జెఎసి ప్రతినిధులతో పాటు ఉద్యోగులు, స్వచ్చంధ సంస్దలు, ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు, దళిత, మైనారిటీ సంఘాల నాయకులు దీక్షలో పాల్గొన్నారు. గూడూరును జిల్లా కేంద్రం చేయాలంటూ వారు నినదించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ దశరథరామి రెడ్డి మాట్లాడుతూ గూడూరును జిల్లా కేంద్రం చేయాలని లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో కలిపినందు వల్ల నియోజకవర్గ ప్రజలు అవస్దలు పడుతున్నారని, గత ఎన్నికల ప్రచారంలో గూడూరుకు వచ్చిన ప్రస్తుత సీఎం చంద్రబాబు గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు చిరువెళ్ల సునీల్, షేక్ జమాలుల్లా, నాగేశ్వర రావు, శంకర్ రెడ్డి, వేగూరు రాజేంద్ర ప్రసాద్, విజయకుమార్, భాస్కర్ గౌడ్, శ్రావణ్ కుమార్, రవి, సునీల్, నారాయణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అట్ల రవి, శివ రామిరెడ్డి, షేక్ బాబు, జైపాల్ రెడ్డి, మీడియా ప్రతినిధులు ఉడతా శరత్ యాదవ్, బాబు మోహన్ దాస్, స్వామి, రసూల్, కిషోర్ కుమార్, వెంకటయ్య, ఆత్మకూరు సురేష్, నిరంజన్, సుభాన్, శ్రీనివాసచారి, నాగు, నాగరాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్, ఏఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ షఫి హరన్, మైనారిటీ నాయకులు షేక్ ఇబ్రహీం, ఆర్టీసీ యూనియన్ నాయకులు వివిధ స్వచ్చంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నెల్లూరు మేయర్ పై అవిశ్వాసాన్ని విరమించుకోవాలి

**గూడూరు, మేజర్ న్యూస్** నెల్లూరు మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని గూడూరులో గిరిజనులు నిరసన ప్రదర్శన చేశారు. ఆదివారం నెల్లూరు మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ పై కూటమి నాయకులు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని విరమించుకోవాలని గూడూరు గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజన బిడ్డ అయిన నెల్లూరు మేయర్ ను పూర్తికాలం పదవీ బాధ్యతలు నిర్వహించనీయకుండా రాజకీయ కుట్రలు చేసి అడ్డుకోవడం తమ జాతికి అన్యాయం చేయడంగా బావిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో బాగాస్వామి అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని నెల్లూరు జిల్లా గిరిజనుల మనోభావాలను, ఆత్మగౌరవం కాపాడాలన్నారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్య లో గిరిజన మహిళలు, యువత పాల్గొన్నారు.



## సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

**- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని , భవన నిర్మాణ కార్మికులు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గం మహాసభ రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కత్తి రవి ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి లు మాట్లాడుతూ గత వారం రోజులుగా తుఫాన్ కారణంగా బిల్డింగ్ కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగిందని, కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇన్సూరెన్స్, చట్టాలుపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు లేబర్ గుర్తింపు కార్డు, ఈ శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివాకర్ సురేష్ రవికుమార్ రమేష్ గురవయ్య రమణయ్య భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా బాధితులకు ఎంఎల్ఏ చేయూత



**చిల్లకూరు, మేజర్ న్యూస్** జల దిగ్బంధంలో చిక్కుకున్న తిప్పగుంట పాళెం గ్రామస్తులకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేయూత అందించారు. ఆదివారం మండల పరిధిలోని తిప్పగుంటపాళెం గ్రామానికి వరద నీటిలో పడవ ప్రయాణం చేసి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జలదిగ్బంధంలో చిక్కుకున్న గ్రామస్తులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేదలకు నిత్యావసర వస్తువులు, బట్టలు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తానంకి నానాజి మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి పట్టాభిరెడ్డి కొండా రామచంద్రారెడ్డి, ఆడిటర్ రామచంద్రరావు గుండాల లీలావతి, ప్రదీప్ నాయుడు, చిరంజీవి, సుప్రజ సతీష్ యాదవ్, సతీష్ రెడ్డి, యశ్వంత్, చెరుకూరి పద్మజ పగడాల శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ పూర్ణ విఆర్ఓ శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 4వ బాలల సైన్స్ ఫెస్టివల్



**తిరుపతిసిటీ,మేజర్‌న్యూస్** స్థానిక రీజనల్ సైన్స్ సెంటర్ నందు రెండు రోజులు పాటు నిర్వహించిన 4వ బాలల సైన్స్ ఫెస్టివల్ వేడుకలు–2025 ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలు సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస నెహ్రూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జె.విక్రమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సైన్స్ డే,సైన్స్ ఫన్, మీడియా థాన్ తదితర పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఇందులో విద్యార్థులకు విజ్ఞానం పై ఆసక్తి పెంచేందుకు వివిధ వినోదాత్మక శాస్త్ర కార్యక్రమాలు, పాఠశాలల్లో జరిగిన ఎన్నికల ద్వారా 70 మంది విద్యార్థులకు స్టెమ్ ఆదారిత నమూనాలను ప్రదర్శనలు సైన్స్ డే లో భాగంగా అందించారు. 20 మందికి పైగా నిపుణులు ఈ వేదికపై పాల్గొని విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంపొందించారు. అనంతరం పోటీలలో విజేతులైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి, నడ్డినారాయణ, జనరల్ సెక్రటరీ పి గురునాథం పాల్గొన్నారు.

## విద్యార్థినికి లాప్ టాప్ అందజేసిన దాతలు



**కోట, మేజర్ న్యూస్** కోట మండలం కోట పట్టణానికి చెందిన శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో దాతల దాతృత్వంతో ఆదివారం ఓ పేద విద్యార్థినికి ల్యాప్?టాప్ అందజేశారు. నెల్లూరుజిల్లా ఆత్మకూరుకు చెందిన తాళ్లమాపురం సునీత కుమార్తె నందిని గంగవరంలో గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతోంది. చాలా పేద కుటుంబం కావడంతో ఆమె చదువుల కోసం ల్యాప్?టాప్ అవసరమన్న విషయం తెలుసుకున్న శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షుడు అల్లం రమణయ్య నందిని కుటుంబ ఆర్థిక పరిస్థితిని పలువురు దాతలకు వివరించి సాయం చేయాలని కోరారు.అల్లం రమణయ్య విజ్ఞప్తికి స్పందించి ఆత్మకూరుకు చెందిన రత్నం, నెల్లూరుకు చెందిన కే భాస్కర్ రెడ్డి, సుబ్బరాయుడు, ఆర్ వెంకటేశ్వర్లు, ఆర్ చంద్రాచారి, చెన్నైకి చెందిన నవీన్ బాబు, గిరిధర్ రెడ్డిల దాతృత్వంతో 50వేల రూపాయలు సమాకూర్చి కొనుగోలు చేసిన ల్యాప్?టాప్ ను విద్యార్థిని నందినికి అందజేశారు.. బాగా చదివి మంచి ఉద్యోగం సాధించాలని దాతలు, అల్లం రమణయ్యలు ఆకాంక్షించారు. పేద విద్యార్థిని పట్ల ఔదార్యం చాటిన దాతలకు అల్లం రమణయ్య, విద్యార్థిని కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చిల్లకూరు మేజర్ న్యూస్: చిల్లకూరు మండలం,తిప్పగుంటపాలెం గ్రామంలోని ద్విత్వా తుఫాను బాధితులను పరామర్శించి, వారికి 500 దుప్పట్లును గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మరియు తానంకి నానాజీ ఆదివారం పంపిణీ చేశారు.ఎటువంటి ఇబ్బంది ఎదురైన మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సునీల్ కుమార్ బాధితులకు హామీ ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉచ్చురు వెంకటేశ్వర్లు రెడ్డి, కార్యదర్శి నెలటూరు చిరంజీవి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ముత్యాలమ్మను దర్శించుకున్న ఎంఎల్ఏ

**గూడూరు, మేజర్ న్యూస్** ముత్యాలమ్మను దర్శించుకున్న ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం మద్యాహ్నం ఆలయానికి వచ్చిన ఆయనకు ధర్మకర్తల మండలి ఛైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి ఇఓ నవీన్ ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ తదితరులకు పూజారులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తానంకి నానాజి, కమిటీ సభ్యులు ఒబ్బాయి శివకుమార్, మునిశేఖర్ నాయకులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, జానకిరామిరెడ్డి, రామచంద్రరావు, పట్టాభిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, కోట సతీష్ యాదవ్, లీలావతి, ప్రవీణ్ రెడ్డి, చిరంజీవి, సుప్రజ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ లో రక్తదాన శిబిరం

**కోట, మేజర్ న్యూస్** రక్తదానం చేద్దాం.... ప్రాణదాతలు అవుదాం... ఎం. వి.రావు. ఫౌండేషన్. ఛైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ అన్నారు. ఆదివారం కోట మండలం విద్యానగర్ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిస్టర్ కార్ వాష్ సెంటర్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మేడిపల్స్ రక్తనిధి కేంద్రం ఇంచార్జ్ ఎం సురేష్,పలగాటి.సాయి రెడ్డి ప్రారంభించారు. డిసెంబర్ 7 న భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, దేశవ్యాప్తంగా ఉన్న భారతదేశ సైనికులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం రక్తదాతల నుంచి గూడూరు పట్టణానికి చెందిన మేడిపల్స్ రక్తనిధి కేంద్రం వారు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తో పాటు కార్యదర్శి ఎం విజయలక్ష్మి, వేమారెడ్డి షనీల్ రెడ్డి, పలగాటి సాయిరెడ్డి రక్త దాతలు మెడిపల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్న టోల్గేట్ సిబ్బంది

**ప్రభుత్వ వాహనాన్ని టోల్ ఫీజు కట్టాలని డిమాండ్ చేస్తున్న వైనం స్థానికులపై దురుసు ప్రవర్తన-ఆందోళనకు దిగిన స్థానికులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పనపాకం సమీపంలోని ఉన్న గాదంకి టోల్ ప్లాజా వద్ద గందరగోళం నెలకొంది. టోల్‌ప్లాజా సిబ్బంది వాహనదారులపై దురుసుగా ప్రవర్తించడంతో ఆదివారం సాయంత్రం వాహనదారులు స్థానికులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విధుల వాహనం కూడా టోల్ ఫీజు కట్టాలని సిబ్బంది డిమాండ్ చేయడంతో పరిస్థితి గందరగోళం నెలకొంది. గాదంకి టోల్‌గేట్‌లో సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారంటూ స్థానికులు, వాహన చోదకులు ఆదివారం ఆందోళనకు దిగారు. విఐపీలనే పేరుతో తమకు ఇష్టం వచ్చిన వారికి ఒక దారిలో పంపుతూ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని వాపోతున్నారు న్నారు. ప్రభుత్వ విధుల వాహనం అని ఉన్నా, అధికారుల గుర్తింపు కార్డు చూపినా సిబ్బంది వ్యవహరించే తీరు దారుణంగా ఉందని పలువురు ఆందోళనకు దిగారు. అధికారులు కారులో లేరు? ఉంటే దిగి కనపడమను అంటూ అవహేళన చేస్తుందడంతో కొంతమంది (పేరు చెప్పని) అధికారులు కారును టోల్‌గేట్‌లో ఆపేసి దూరంగా వెళ్లిపోవడం జరిగింది. లోకల్‌గా ఉన్న వారి పట్ల సిబ్బంది దురుసుగా వ్యవహారిస్తున్నారని పలువురు స్థానికులు వాపోతున్నారు. స్థానికమైన ఆధార్ కార్డు చూపినా(లోకల్ అయితే నీకు కొమ్ములు వచ్చాయా) బూతులు తిట్టడం సరికాదంటూ స్థానికులు చెబుతున్నారు. ఇకనైనా జాతీయ రహదారుల అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకుని టోల్గేట్ సిబ్బంది దురుసు ప్రవర్తనపై బ్రేకులు వేయాలి. అలాగే స్థానికులకు ప్రభుత్వ అధికారులకు ఇచ్చే రాయితీలను కొనసాగే చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులు అభ్యర్థిస్తున్నారు. అయితే జాతీయ రహదారుల అధికారులు ఎంతవరకు స్పందిస్తారో వేచి చూడాలి మరి.

## రాస్ సేవలకు సేవా పురస్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవాసమితి స్వచ్ఛందసంస్థ గత 40 సంవత్సరాలుగా ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాల్లోని వివిధ వర్గాల ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ మేరకు సికింద్రాబాదు, మహాదేవపూర్‌లోని "సైలెన్స్‌రిట్రీట్ సెంటర్" వేదికగా మంగళవారం జరిగిన ఆంధ్రా, తెలంగాణ స్వచ్ఛందసంస్థల సదస్సులో బ్రాహ్మకుమారిస్ సేవా పురస్కారంతో అందజేశారు. ఈ కార్యక్రమానికి రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం, సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు హాజరై రాస్ సంస్థ ద్వారా చిన్న పిల్లల నుండి, వృద్ధులు, బడుగు బలహీన వర్గాలు, రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వాటి ప్రభావం గురించి వివరించారు. బ్రాహ్మకుమారిస్ సామాజిక సేవా కార్యక్రమాల కార్యదర్శి ప్రేమ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మకుమారిస్ ప్రముఖుల చేతుల మీదుగా ఈ పుష్కరం అందుకున్నట్లు తెలిపారు. రాస్ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.వెంకటరత్నం వివిధప్రాజెక్ట్ అధికారులను, సిబ్బందిని అభినందించారు.



## రుయా హెచ్ఆర్‌డి మెంబర్ మునస్వామిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి రుయా ఆసుపత్రి డెవలప్మెంట్, మౌలిక సదుపాయాల



మెంబర్‌గా ఇటీవల నియమితులైన జనసేనపార్టీ నేత మునస్వామిని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మునస్వామి ఆదివారం మాజీఎమ్మెల్యే స్వగృహంలో సుగుణమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె శాలువతో సత్కరించి రోగులకు మెరుగైన వసతులు అందించడంతోపాటు మెరుగైన వైద్యం అందేలా చూడాలని మునస్వామికి సూచించారు. మునస్వామికి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి కంకణాల రజనీ కాంత్ నాయుడు, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, రజక సంఘం నేత అశోక్, ఎస్సీ సెల్ నేత గంగులయ్య, తిరుమల వెంకీలు ఉన్నారు.

## కాణిపాకం చైర్మన్‌కు తిరుపతి డిప్యూటీ మేయర్ అభినందనలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కాణిపాకం వరసిద్ధ వినాయకస్వామి పాలకమండలి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మణినాయుడును ఆదివారం తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి.మునికృష్ణ కలసిశాలువతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఆదివారం కాణిపాకం ఆలయంలో చైర్మన్‌తోపాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. చైర్మన్‌ను కలిసి డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ కలిసి అభినందనలు తెలపడంతో పాటు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఆర్‌సి మునికృష్ణ, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్రనాయుడులు మాట్లాడుతూ కాణిపాకం ఆలయాన్ని గతంలో అద్భుతంగా అభివృద్ధి చేసిన వ్యక్తి మనినాయుడు అని, ఆయన సేవగుణాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆశీస్సులతో మరొకసారి ఆలయ చైర్మన్‌గా అవకాశం దొరకడం ఎంతో శుభ పరిణామన్నారు.



## భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు



నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలక మండలి మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్ కోరారు. ఆదివారం కాణిపాకంలో చైర్మన్ మనీ నాయుడుతో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాణిపాక ఆలయ పాలకమండలిలో జనసేన పార్టీకి చెందిన ఇద్దరి సభ్యులకు అవకాశాలు కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవిని బాధ్యతగా భక్తులకు సేవ చేసేందుకు ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ఆలయ సేవా కార్యక్రమాలు భక్తుల సౌకర్యాల విస్తరణ సాంప్రదాయాల పరిరక్షణ దిశగా ముందుకు నూతన పాలకవర్గం సాగుతుందని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

# ఎస్‌టియు జిల్లా అధ్యక్షులుగా మదన్ మోహన్ రెడ్డి ఏకగ్రీవం




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎస్‌టియు నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం ఆదివారం చిత్తూరులోని సుందర రాజపురం నందుగల విజయం విద్యాసంస్థ నందు నిర్వహించడం జరిగింది. ఎన్నికల్లో చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులుగా మదన్ మోహన్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికకాగా, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా ఇలియాస్ భాషా ఆర్థిక కార్యదర్శిగా పురుషోత్తం గౌరవ అధ్యక్షులుగా పీతాంబర రాజు, రాష్ట్ర కౌన్సిలర్లుగా గంటా మోహన్, పురుషోత్తం దేవరాజులు రెడ్డి, చంద్రన్, చంద్రశేఖర్ నాయుడు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా కమలాపతి, బొబ్బిలి రెడ్డి జిల్లా అదనపు కార్యదర్శులుగా కిషోర్ కుమార్ రెడ్డి, సుల్తాన్, జిల్లా ఉపాధ్యక్షులుగా రాజేష్ కుమార్ గణపతి, కోదండయ్య, కుమార్, సుబ్రహ్మణ్యం, రాజేష్ కుమార్ స్వామి రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్‌గా రాధా కుమారి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా హరి ప్రసాద్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా బాల గంగిరెడ్డి వ్యవహరించారు. అనంతరం ఎన్నికైన సభ్యులందరూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎస్‌టియు నాయకులు అభినందనలు తెలియజేశారు.

## పది పరీక్షల ఫీజు గడువు పొడిగింపు : డీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పదిపబ్లిక్ పరీక్షలకు సంబంధించి చెల్లించాల్సి ఫీజు గడువును అపరాధరుసుము లేకుండా ఈనెల 9వ తేదీ వరకు చెల్లించవచ్చునని ఈ మేరకు ప్రభుత్వం సడలింపు నిచ్చిందని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50ల అపరాధ రుసుముతో ఈనెల 12వరకు, రూ.200 అపరాధ రుసుముతో 15వ తేదీ వరకు, రూ.500 అపరాధ రుసుముతో 18వ తేదీవరకు విద్యార్థులు ఫీజు చెల్లించవచ్చునని తెలియజేశారు. అలాగే ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను రెండు సార్లుగా పరిశీలించి జాగ్రత్తగా తప్పులు లేకుండా యూడీఎస్ పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు.

## రైతులు సమస్యలపై మాట్లాడిన ఏఎంసీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు రాష్ట్రఆత్మీయ సమావేశం విజయవాడ ఆర్‌ఆర్ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈసమావేశంలో తాజా వ్యవసాయ విధానాలు, మార్కెట్ అభివృద్ధి మార్గదర్శకాలు, రైతులు సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరై వేదికపై ప్రసంగించారు. రైతులు సమస్యలు, మార్కెట్ ఆధునీకరణ, పారదర్శక సేవలు ప్రాముఖ్యతలను ప్రసంగంలో వివరించారు. తరువాత జరిగిన ఏఎంసీ చైర్మన్‌లు సన్మానం సభలో చెంచయ్యనాయుడు ఇతర చైర్మన్‌లతో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్. మంత్రి డోలా వీరాంజనేయులు అభినందించారు.





## పంచాయతీ కార్యదర్శా.. మజాకా..

(మొదటిపేజీ తరువాయి)


చేయడం జరిగిందన్నారు. తనిఖీలో పంచాయతీ కార్యదర్శి రెండు రోజులుగా ఎటువంటి సమాచారం లేకుండా గైరాజరైనట్లు తేలిందన్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణకు మెమోను జారీ చేసి పంచాయతీ కార్యదర్శుల గ్రూపులో మార్క్ చేయడం జరిగిందన్నారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని సూచించడం జరిగిందన్నారు. ఎంపీడీఓ పురుషోత్తం, డిఎల్‌డిఓ రవికుమార్, డిపిఓ సుధాకర్ రావుకు సమాచారం ఇచ్చి మెమోను మార్క్ చేయడం జరిగిందన్నారు. దీనిని జీర్ణించుకోలేని పంచాయతీకార్యదర్శి బాలకృష్ణ ఎంపీడీఓ కార్యాలయంకు శనివారం చేరుకొని జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి నిరంజన్ రెడ్డితో వాగ్వాదానికి దిగాడు. నాకే మేము ఇచ్చే అంత స్థాయికి నీవు ఎదిగి పోయావా, నీ అంతు చూస్తానని బెదిరింపులకు గురి చేశారన్నారు. జరిగిన విషయాన్ని సైతం సెలవులో ఉన్న ఎంపీడీవోకు, డిపిఓకు జిల్లా అధికారులకు సమాచారాన్ని చేరవేయడంతో చర్చినియాసమైంది. ఇదిలా ఉండగా పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ విధులకు హాజరు కాకుండా మూమెంట్ రిజిస్టర్ లో వేరే సిబ్బందితో సంతకాలు చేపిస్తున్నట్లు కొంతమంది ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. సచివాలయంలోని పంచాయతీకార్యదర్శుల పనితీరును పర్యవేక్షిస్తున్న జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిపై పంచాయతీ కార్యదర్శి బెదిరింపులకు గురి చేయడం సబబు కాదని పలువురు అంటున్నారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## మహిళపై దారుణం జరిగినా స్పందించరా..?

### కేంద్రప్రభుత్వానికి ఎంపీ లేఖాస్త్రం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో రెండు రోజులక్రితం జరిగినదారుణం యావత్ మానవీయ సమాజాన్ని కలిచి వేసిందని, ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని తిరుపతి ఎంపీ గురు మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన ఫిర్యాదు చేశారు. ఎన్ఎస్ఈయూలో ఓ విద్యార్థినిని అధ్యాపకులు లైంగికవేధింపులకు గురిచేసి వీడియోలు తీయడం సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని ఆగ్రహం



MADDILA GURUMOORTHY
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
Tirupati Constituency – A.P.

Member, Parliament Standing Committee
Petroleum & Natural Gas
Member Consultative Committee
Ministry of Micro Small & medium Enterprises

Lr. No.453/2025/LB/MP/TPTY/Dated: 07-12-2025

To
Shri Dharmendra Pradhan Ji,
Hon'ble Minister of Education,
Government of India,
New Delhi.

Sub: Urgent Request for Ministry Intervention in a Case of Sexual Hara[ssment and] Blackmail Affecting a Woman Student of National Sanskrit [University,] Tirupati.

Respected Sir,

I wish to bring to your immediate attention a highly disturbing incident at t[he National] Sanskrit University, Tirupati, involving a first-year B.Ed. woman student who h[as] complained of sexual harassment, blackmail, mental abuse, and intimidation b[y a faculty] member.

The survivor has submitted multiple written complaints to university [authorities st]ating that Dr. Laxman Kumar, Assistant Professor, Department of Educati[on ...] using personal photographs and videos, threatened to misuse her images, an[d subjected he]r to psychological harassment severe enough to cause significant emotional [distress ...] and discontinued her studies.

Her complaints reveal repeated instances of intimidation, coercion, an[d abuse of a]uthority. The threats relating to misuse of her images constitute an assault on [her dignity an]d a violation of her fundamental right to privacy under Article 21, caus[ing tr]auma and disruption to her education.

వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద ప్రధాను ఆయన లేఖాస్త్రం సందించారు. అలాగే నేషనల్ కమిషనర్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ ఛైర్పర్సన్కు, జాతీయ మహిళా కమిషన్ ఛైర్పర్సను, జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్కు ఆయన లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులు జాతీయ సంస్కృత వర్సిటీలో జరుగుతున్న పరిణామాలపై నివేధిక కోరినట్లు సమాచారం.లినేడు పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశంతిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మహిళా విద్యార్థినిని లైంగికంగా వేధించిన అధ్యాపకుల విషయంపై ఇప్పటికే పెద్ద ఎత్తున చర్చినీయాంశమైంది. ఈ విషయంపై జిల్లా ఎంపీల ఆధ్వర్యంలో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. వర్సిటీలల్లో మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించి కీచక అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని వైఎస్సాఆర్సీపీ ఎంపీలు ప్రస్తావించనున్నట్లు సమాచారం

## కురుబల అభివృద్ధిపై చంద్రన్న దృష్టి

(మొదటిపేజీ తరువాయి)



తలపై ఉంచుకొని సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో అమర్నాథ్ రెడ్డి మంత్రి సవిత పాల్గొనడంతో అభిమానులు రెట్టింపు ఉత్సాహంతో అంబేద్కర్ కూడలిలో నెలకొల్పిన భక్త కనకదాస విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భక్త కనకదాస విగ్రహానికి మహిళలు, ప్రజాప్రతినిధులు పాలాభిషేకం నిర్వహించారు. కనకదాస విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రజలకు వారు అభివాదం చేశారు. అనంతరం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలోవారు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సవిత కుటుంబంతో తమ కుటుంబానికి ఉన్న సాన్నిహిత్యాన్ని తెలియజేశారు. కురబలు నమ్మకానికి ప్రతీకని తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీ మనుగడకు ఎంతగానో కురబలు దోహదపడుతున్నారని కొనియాడారు. కురబల సంక్షేమాన్ని గుర్తించి నియోజకవర్గంలో రాష్ట్రస్థాయి కురబ సంక్షేమ డైరెక్టర్ పదవిని కేటాయించి వారి ఉన్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో తన తండ్రి కాలం నుండి నేటి వరకు దాదాపు 14 మంత్రి పదవులను తెలుగుదేశం ప్రభుత్వం కురబలకు అందించడం గర్వకారణం అన్నారు.అదే స్ఫూర్తితో ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కురుబల సంక్షేమానికి అనేక విధాల సహకరిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్క కురబ విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మెరుగైన స్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు కెళ్తోందన్నారు. అంది వచ్చే ప్రతి అవకాశాన్ని కురబలు సద్వినియోగం చేసుకూని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రివర్యులు వర్తూరి ప్రకాష్ కురబల ఐక్యతను వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. అనంతరం కురబలు తమ సాంప్రదాయ పద్ధతిలో తలపై టెంకాయలు కొట్టే కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. మొట్ట మొదటిసారి వి.కోటకు విచ్చేసిన మంత్రిని కురుబలు సంఘ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కురబసంఘం అధ్యక్షులు ఎంసీ క్రిష్ణప్ప, ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్‌తోపాటు స్థానిక నేతలు రామచంద్రనాయుడు రంగనాథ్ రాంబాబు, పవన్ కుమార్ గౌడ, బాలకృష్ణ, బలరాం, ఈశ్వర్ గౌడ్ ధీరజ్ శబరిష్ నాగభూషణంతో పాటు పెద్ద ఎత్తున కురబ సంఘం, కూటమి నేతలు పాల్గొన్నారు.



## విద్యార్థులను చితకబాదిన కీచక ఉపాధ్యాయుడు

- ఏకలవ్య పాఠశాలలో ఉపాధ్యాయుడి దాస్టికం
- చిన్నపిల్లలపై వైస్ ప్రిన్సిపల్ అరుణ్ ప్రతాపం
- 20 మంది విద్యార్థులతో పాటు 9 మంది బాలికలపై విచక్షణ రహితంగా డ్రిప్ పైప్‌లైన్‌తో దాడి చేసిన ఘటన
- చెట్లకు నీళ్లు పట్టే డ్రిప్ పైపులతో విచక్షణ రహితంగా దాడి
- పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనలు
- విషయం తెలిసిన మీడియాని సైతం లోపలికి అనుమతించని యాజమాన్యం
- విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో.. పాఠశాల విద్యార్థులను విచారిస్తున్నారు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ పేరుతో గురుకుల విద్యార్థులను కీచక ఉపాధ్యాయుడు విద్యార్థిని, విద్యార్థులను అతికిరాతకంగా చితకబాద్యాడు కీచక ఉపాధ్యాయుడు. బూట్ కాల్‌తో తంతు మెడ మీద కాలు వేస్తూ, కాళ్లు పట్టుకొని ప్రాధేయపడుతున్న ఈ కీచక ఉపాధ్యాయుడు విద్యార్థులను అతికిరాతకంగా చితకబాదాడు.





ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో 20 మంది విద్యార్థులతో పాటు 9 మంది బాలికలపై విచక్షణ రహితంగా డ్రిప్ పైప్‌లైన్‌తో దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అదే పాఠశాలలో హిస్టరీ విద్యను బోధించే ఉపాధ్యాయుడు అరుణ్ ఈ విద్యార్థులపై దాడి చేసినట్లు తెలిసింది. ఉన్నతవంతంగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే కర్కశంగా వ్యవహరించారు. పైపులతో దాడి చేసి గాయపర్చారు. ఈ ఘటన ఓజిలి మండలం వెంకటరెడ్డి పాలెం గ్రామంలో ఉన్న ఏకలవ్య గురుకుల పాఠశాల లో చోటుచేసుకుంది. ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఇతర రాష్ట్రానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వీరి ఆమానుష చర్యల కారణంగా ఆ గురుకులం ఇప్పుడు అరాచకానికి అడ్డాగా మారింది. శనివారం రాత్రి ఓజిలి మండలం ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉపాధ్యాయుడి దాష్టీకం వెలుగుచూసి స్థానికంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. చరిత్ర బోధించే అరుణ్ అనే ఉపాధ్యాయుడు ఏడవతరగతిలో చదువుతున్న విద్యార్థులపై విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన బహిర్గతమైంది. ఒక్క విద్యార్థి తప్పు చేశాడే అనే అనుమానం కారణంగా చూపిస్తూ తరగతిలోని మిగిలిన సుమారు 29 మంది విద్యార్థులందరిపై చెట్లకు నీళ్లు పట్టేందుకు ఉపయోగించే డ్రిప్‌పైపులతో తీవ్రంగా కొట్టినట్లు విద్యార్థులు, తల్లిదం డ్రులు ఆరోపించారు. బాలురు మాత్రమే కాదు విద్యార్థినులు కూడా దాడికి గురయ్యారని సమాచారం. ఈ విషయం బయటకు వచ్చిన వెంటనే గురుకులం ఎదుటకు చేరుకున్న తల్లిదండ్రులుఫిర్యాదు ఆధారంగా ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి సంఘటనపై విచారణ ప్రారంభించారు. బాధిత విద్యార్థులను పోలీసులు వ్యక్తిగతంగా విచారిస్తున్నారు. గతంలో కూడా ఇదే గురుకుల పాఠశాలలో ఇలాంటి ఘటనలు పలుమార్లు చోటుచేసుకుని ఉన్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు




ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే దానికి పాల్పడిన ఉపాధ్యాయులు మాది సెంట్రల్ గవర్నమెంట్ ఎవరు ఏం చేయలేరంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.

**ఈ హిందీ ఉపాధ్యాయులు మాకొద్దు...** గురు బ్రహ్మ, గురు విష్ణువు, గురుదేవో మహేశ్వరా అంటూ గురువును ప్రార్థిస్తాం. అలాంటి ఉపాధ్యాయులంటే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తారు. సక్రమైనమార్గంలో లేని విద్యార్థులను దారిలో పెడుతూ వారిని ఒక దారికి తీసుకువస్తారు. ఎప్పటికప్పుడు వారిపట్ల శ్రద్ధ చూపిస్తూ తల్లిదండ్రుల తర్వాత తల్లిదండ్రులుగా ఉంటారు. అలాంటి గురువుల పట్ల పిల్లలు చూపించే ప్రేమ కూడా అంతే ఆప్యాయంగా ఉంటుంది. కానీ ఏకలవ్య గురుకుల పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు తీరు పిల్లలనుఇబ్బంది పెట్టడమే కాకుండా పాఠశాలకూ కూడా చెడ్డపేరును తీసుకు వస్తున్నారని, వారు చెప్పేపాఠాలు మాకు అర్థం కావడంలేదని. మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దయచేసి మాకు హిందీఉపాధ్యాయులు మాకొద్దు అంటూ ప్రాధేయ పడుతున్నారు విద్యార్థులు. చదువులు చెప్పే టీచర్‌ను మాకు వద్దు, బూతులు చెప్పే టీచర్, ఫోన్ చూసే టీచర్ వద్దు అంటున్న స్కూల్ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులు దయవుంచి మా విద్యార్థుల గోడు విని ఈ హిందీ ఉపాధ్యాలను బదిలీ చేసి తెలుగు ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థిని విద్యార్థులు ప్రాధేయపడుతున్నారు.

**ఏకలవ్య గురుకుల విద్యాలయంలో ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెన్షన్...** ఓజిలి మండలం వెంకటరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని ఏకలవ్య మోడల్‌గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అరుణ్ కుమార్, హరికృష్ణలను ఆదివారం సస్పెన్షన్ చేసినట్లు గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ పవన్ కుమార్ సింగ్ తెలియజేశారు. వివరాలులోకెళితే శనివారం రాత్రి అరుణ్‌కుమార్ అనే ఉపాధ్యాయుడు అక్కడ ఏడవ తరగతి చదువుతున్న శశి కుమార్‌అనే విద్యార్థి వీపు మీద వైర్ .తోవిచక్షణారహితంగా కొట్టి గాయపరిచాడు. ఈ విషయాన్ని విద్యార్థి శశికుమార్ తన తల్లికి తెలియజేశాడు. ఈ విషయం ఆనోట ఈనోట పడి పోలీసులకు సమాచారం అందడంతో స్పందించిన ఎస్సై శ్రీకాంత్ గురుకుల విద్యాయానికి చేరుకొని జరిగినసంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. గురుకుల విద్యాలయంలో జరిగిన సంఘటన ఉన్నతాధికారులకు తెలియడంతో వెంటనే స్పందించిన ఉన్నతాధికారులు ఉపాధ్యాయుడు అరుణ్‌కుమార్‌తో పాటు అతనికి సహకరించిన హరికృష్ణను కూడా సస్పెన్షన్ చేసినట్లు ఏకలవ్య గురుకుల విద్యాల ప్రిన్సిపాల్ పవన్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగుచర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ పవన్‌కుమార్‌సింగ్ తెలిపారు.

## స్కాలర్ షిప్ పరీక్షకు విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామినేషన్ (ఎన్ఎమ్ఎమ్ఎస్) పరీక్షలకు విశేష స్పందన లభించిందని డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఆదివారం 14 పరీక్షా కేంద్రాలలో జరిగిన ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్ షిప్ ఎంపిక పరీక్షకు 2958 మంది నమోదు చేసుకోగా, అందులో 2880 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. ఎటువంటి మాల్ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించామని చెప్పారు.

## ఏపీజిఈఏ తాలూకా అధ్యక్షురాలుగా మధుబాల

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.శివయ్య అధ్యక్షతన ఆదివారం పట్టణంలో పుంగనూరు తాలూకా అసోసియే షన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పుంగనూరు తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజీఈఏ తాలూకా అధ్యక్షురాలిగా మధుబాల, సెక్రటరీగా అక్బర్, జాయింట్ సెక్రటరీగా గణేష్, వెంకటేష్ బాబు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏపీజీఈఏ తాలూకా ప్రెసిడెంట్ నాగేనాయక్, ఆయేషా, గ్లోరీ, సుధా పాల్గొన్నారు.




## కొత్తగా వచ్చిన టీచర్స్‌కి పిఆర్‌టియు సముచిత స్థానం

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలో ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు సముచిత స్దానం కల్పించినట్లు మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఎ.శివప్రసాద్, బి.సురేష్ రెడ్డి తెలిపారు. కె.ఆష హైస్కూల్ విభాగం కార్యదర్శిగాను,కె.భారతి సి.పి.యస్ కన్వీనర్‌గా గాను, మండల మహిళ ఉపాధ్యక్షురాలుగా సి.రేఖ,కార్యదర్శిగా భార్గవి కార్యనిర్వాహక సభ్యులుగా విజయ కుమార్, రాజా,లక్ష్మిదేవి, రాజేశ్వరిలను నియమించి నట్లు వారు తెలియజేసినారు. పరిశీలకులుగా రాష్ట్రవైస్ ప్రెసిడెంట్ కనకాచారి, రాష్ట్రకౌన్సిలర్ జె.భాస్కర్ రెడ్డి విచ్చేసినారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పి.ఆర్.టి.యు.నాయకులకు, కొత్త వారి నియామకంపై జె.హిమబిందు, ఆనందపిళ్లై, హరికృష్ణ, సి.రమేష్, మోహన్ కుమార్, లతరమణి, మురళి బాబు, విశ్వనాథ్, సుశీల, వెంకటరమణ, షకీల్, అఖిలాండేశ్వరి, సరస, తులసిరామ్, రాఘురాం హర్షం వ్యక్తం చేసినారు.

## శివయ్య సేవలో శ్రీశైలం దేవస్థానం చైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్



బోర్డు చైర్మన్ రమేష్‌నాయుడు ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనానికి విచ్చే శారు. వారికి కొట్టే సాయి ప్రసాద్, చైర్మన్, దేవస్థానం పాలకమండలి సభ్యులు సిహెచ్ శైలజ, ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శైలజ, సభ్యులు, ఆలయం ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓ రవి, గరికపాటి రమేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆ అధ్యాపకుడిని సస్పెండ్ చేశాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ఓ అధ్యాపకులు ప్రవర్తించాడని తమ దృష్టికి వచ్చిందని ఇంచార్జి రిజిస్ట్రార్ రజనీకాంత్ శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో చదువుతున్న విద్యార్థిని తమకు జరిగిన సంఘటనపై లిఖత పూర్వకంగా ఫిర్యాదు చేశారని ఈ మేరకు సదరు అధ్యాపకున్ని సస్పెండ్ చేశామని తెలియజేశారు. గర్భం దాల్చిందని ప్రతికల్లో వచ్చిన సమాచారం సత్య దూరం తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే వర్సిటీ తరపున పోలీసులకు సమాచారం అందించామని, ఘటనపై పోలీసులు విచారిస్తున్నారన్నారు. విద్యార్థిని గర్భం దాల్చిందని వచ్చిన ఆరోపణలు విద్యార్థిని వైయక్తిక జీవితానికి గౌరవానికి భంగం కలిగించేదని, ఒక ఆడపిల్లను ఈ విధంగా గర్భందాల్చిందని, అసలు ఆ విద్యార్థిని గర్భమే దాల్చలేదని అధికారులు తేల్చిచెప్పారు. విద్యార్థుల సంరక్షణే వర్సిటీ లక్ష్యమని అసత్య ప్రచారం దారుణమన్నారు.

## హాల్ టిక్కెట్లు ఇవ్వండి సారూ..!

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో మంగళవారం నుంచి జరగనున్న డిగ్రీ పరీక్షలకు సంబంధించి హాల్ టిక్కెట్లు అందలేదని పలు కళాశాలల విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. 9వ తేదీ నుంచి వర్సిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మూడవ, ఐదవ సెమిస్టర్ కు సంబంధించి పరీక్షల నిర్వహణకు అధికారులు సిద్దమయ్యారు. ఈమేరకు వర్సిటీ అధికారులు అన్ని కళాశాలల యాజమాన్యాలకు సమాచారం అందించారు. కానీ కొన్ని ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులకు ఇప్పటి వరకు హాల్టికెట్లు అందకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జరిగే పరీక్షలకు ఇప్పటి వరకు హాల్ టికెట్లు అందకపోవడం దారుణమని వర్సిటీ అధికారుల వైఫల్యమా, లేక కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యమా అర్థం కావడంలేదని మండిపడుతున్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక:కలెక్టర్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ



కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జిఓవి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## చంద్రగిరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### శబరిమల భక్తులకు తీవ్ర గాయాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు డివైడెడ్ ఢీకొనడంతో ఐదుగురు అయ్యప్ప భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలంలోని అగరాల, నారాయణ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శబరిమలై దర్శనం చేసుకుని తమ స్వగ్రామమైన రైల్వే కోడూరుకు తిరిగి వెళ్తున్న అయ్యప్ప భక్తులు ప్రయాణిస్తున్న కియా కారు ప్రమాదానికి గురైంది.ఆదివారం తెల్లవారుజామున సుమారు 3గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.నిదుర మత్తులో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొనడంతో పల్టీలు కొట్టింది.కారులో మొత్తం ఆరుగురు అయ్యప్ప భక్తులు ప్రయాణిస్తున్నారు.సాయికుమార్ (25) అనే భక్తుడి తలకు బలమైన గాయం తగలడంతో అతని పరిస్థితి విషమంగా ఉంది.మిగిలిన ఐదుగురు భక్తులు అజయ్ కుమార్ (28),



జస్వంత్ (32), మణికంఠ (20), నితీష్ (20), యోగేష్ (20) స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు, సహాయక బృందాలు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా అత్యవసర చికిత్స కోసం రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## నిరాశ్రయులకు పరుపులు,దిండ్లు, దుప్పట్లు వితరణ



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం ఉదయం లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్వర్యంలో స్థానిక పట్నూలు వీధిలోని పట్టణ నిరాశ్రయుల బస కేంద్రం నందు ఉన్న నిరాశ్రయులకు పరుపులు, దిండ్లు, దుప్పట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవలో భాగంగా నిరాశ్రయుల బస కేంద్రానికి పరుపులు, దిండ్లు, దుప్పట్లు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సేవాసంస్థ లయన్స్‌క్లబ్‌చే నిరాశ్రయులకు సహాయంగా నిలబడటం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయుటకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, బెల్లంకొండ సురేష్, జగన్నాథం, శాంతినాడార్, ఈశ్వర్ రెడ్డి, షాద్రి, బస కేంద్ర నిర్వాహకులు మునికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్‌తో పాటు క్రీడలు, శారీరక దృడత్వం అవసరం

### విద్యార్థులు ఆటలపై ఆసక్తి పెంచుకోవాలి
### తిరుపతి విజిలెన్స్ డిఎస్పి రామ్ కుమార్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు శారీరక దృఢత్వం మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని తిరుపతి విజిలెన్స్ డి ఎస్పి రామకూమార్ అన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం సమీపంలో గల నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుపతి విజిలెన్స్ డిఎస్పి రామకుమార్ పాల్గొన్నారు. శ్రీనివాస మంగాపురం నారాయణపాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ పేరుతో నాలుగు రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి విజిలెన్స్ డిఎస్పి రామకూమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యనిర్వహణాధికారి కొండలరావు స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నారాయణ విద్యాసంస్థల నుండి క్రీడా పోటీలలో 23 క్రీడా బృందాలు పాల్గొన్నారు. విద్యార్థుల ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసిక శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు






ముఖ్యంగా కేవలం విద్యకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే. ప్రస్తుత ప్రైవేటు పాఠశాలలకు భిన్నంగా నారాయణ విద్యాసంస్థలలో విద్యార్థులకు పెద్దఎత్తున ప్రతి సంవత్సరం క్రీడా పోటీ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు వారికి ఆసక్తి కలిగిన క్రీడాపోటీలలో నైపుణ్యం సాధించాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని కోరారు వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విషయంగా ఆకట్టుకున్నాయి. కరతళ ధ్వనులతో విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఏ.శ్రీనివాసరావు ఏజీఎంలు శ్రీనివాసులు, రవీంద్ర ఫణికుమార్, ప్రిన్సిపాల్స్ రవికాంత్ గుప్తా లీలాధర్, అకాడమీ కోఆర్డినేటర్, ఉపాధ్యాయులకు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన ఐచ్చిక సెలవుల్లో హిందువుల పండుగలు ఎక్కడ?

-హిందూ ఉపాధ్యాయ సమితి సూటి ప్రశ్న




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** నిన్నటి రోజున ప్రభుత్వం 2026 సంవత్సరానికి సంబంధించి సాధారణ సెలవులు, అలాగే ఐచ్చిక సెలవులను ప్రకటించింది. ఇందులో హిందూ పండుగలు ఎక్కడ ఉన్నాయని, ఎందుకు ఈ వివక్ష అని హిందూ ఉపాధ్యాయ సమితి వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు మహేష్ దేగల ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయవాద ప్రభుత్వంలో కూడా గత ప్రభుత్వ ధోరణి కనబడుతోంది ్నారు. గత వైసిపి ప్రభుత్వం నరక చతుర్దశి సెలవును తొలగిస్తే..ఈ ప్రభుత్వం ఐక్యత సెలవుల నుంచి కార్తీక పౌర్ణమి సెలవు రోజు ను తొలగించిందన్నారు. ప్రతి ప్రభుత్వం కూ డా వ్యవస్థలు మే చెప్పినట్లే జరగాలని వ్యవ హరించి హిందూ పండుగలను తొలగిస్తున్నా యని వాపోయారు. పలు ముఖ్యమైన పండు గలను, రోజులను ఐచ్చిక సెలవుల లిస్టులో చేర్చమని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకు తమ విజ్ఞప్తిని మెయిల్ ద్వారా పంపడం జరిగిందన్నారు.సమావేశంలో హిందూ ఉపాధ్యాయ సమితి మహిళా జాగృతి రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమాదేవి, హిందూ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు మునిరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు లోకనాథం,వెంకటరమణ శేషగిరిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ రావు పాల్గొన్నారు.

# శ్రీనివాస కళ్యాణంకు హాజరైన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** యర్రావారి పాలెం మండలంలోని కోటకాడపల్లి ఎస్టీ కాలనీలో జరిగిన శ్రీనివాస కళ్యాణం కు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. గురుస్వామి రమణరాజు ఆధ్వర్యంలో గోవింద మాలదారణ వేసిన 50 మంది భక్తులు శ్రీనివాస కళ్యాణం జరిపించ దంతో వారి ఆహ్వానం మేరకు హర్షిత్‌రెడ్డి విచ్చేశారని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. గోవింద మాల దారణ వేసిన భక్తులతో కలసి కొంత సమయం దేవుడి నామాలు జపిస్తూ భజనలో పాల్గొన్నారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ గోవింద భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశికి ముందుగానే మాల దారణ వేసి స్వామి దర్శనార్థం వెళ్లడం అదృష్టమన్నారు. దేవదేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, యువతలో భక్తి తత్వం పెరగడం వల్ల చెడుకు దూరమై, మంచి మార్గంలో నడిచేందుకు అవకాశం కలుగుతుందని సూచించారు. గోవింద మాల దారణ వేసిన భక్తులు అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

## సిపిఎం నాయకులు మెలుగు రమేష్ కుమాతృవియోగం

### జయమ్మకు సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండల సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ కు జన్మనిచ్చిన తల్లి జయమ్మ (70) మరణించడంతో మాతృవియోగం కలిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కమిటీ జయమ్మ పార్థివ దేహానికి పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు. జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జయమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్య పరిస్థితిలో చికిత్స పొందుతూ వస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం తుది శ్వాస విడిచారు.జయమ్మ మరణం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఆమె స్వగ్రామమైన కన్నావరంలో ఈరోజు సాయంత్రం దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి జనార్ధన్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు విజయమ్మ,జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, మరియు సత్యవేడు నియోజకవర్గ పార్టీ కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## కుప్పంలో వైసీపీ నుంచి భారీగా టీడీపీలో చేరికలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మొదటి వార్డు, తంజమ్మకొటాలో వైసీపీకి చెందిన 20 కుటుంబాలు తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి.... వైసీపీ ప్రభుత్వంలో లేదని... అభివృద్ధి చెయ్యడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని, నమ్మకాలుపోయాయని అందుకే వైసీపీ నుండి టీడీపీలోకి వస్తున్నామని అన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పనులను వేగంగా చేపడుతోందని, కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సారథ్యంలో అభివృద్ధి దూసుకెళ్తోందని, దీనికి ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రోహిత్, టీడీపీ నాయకులు లక్ష్మీపురం రవి పాల్గొన్నారు.

## మేలుమాయి గ్రామంలో ప్రత్యేక శిబిరం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని మేలు మాయి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం మదర్ తెరిసా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న ప్రజలకు సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోర్యాలీ నిర్వహించారు. పరిసర ప్రాంతాలలో ఖాళీ ఉన్న ప్రదేశాలను చూసుకొని విద్యార్థిని విద్యార్థులచే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా

### ట్రస్టు బోర్డు సభ్యులు కత్తి సుధాకర్ రెడ్డి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం దేవస్థానం ఆలయ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కాణిపాకం ఆలయ పాలకమండలి సభ్యులు కత్తి సుధాకర్ రెడ్డి తెలిపారుఆదివారం కాణిపాకం ఆలయ పాలకమండలి సభ్యులకు అభినందన సభ అత్యంత ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి అత్యధికంగా ప్రజలు తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. కత్తి సుధాకర్ రెడ్డికి ఘనంగా పూలమాలలు వేసి సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కత్తి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాణిపాకం ఆలయ అభివృద్ధికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు సర్కలు నుండి కాణిపాకం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అభినందన సభ కార్యక్రమానికి చేరుకున్నారు పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ రెడ్డి ఆద్వర్యంలో 65 వాహనాలు లలో భారీ సంఖ్యలో తవణంపల్లి మండలం గజాలపల్లి నుంచి కాణిపాకం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి వన్నె కుల క్షత్రియులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పొన్నాలమ్మ గుడి ఆవరణంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వన్ని కుల క్షత్రియ ముఖ్య నాయకులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 18 నెలలు కాలంలో ఏ విధంగా వన్నె రెడ్డి సోదరులకు రాజకీయంగా ఏ విధంగా ప్రాధాన్యత ఇచ్చారో అంశాలపై చర్చించుకోవడం జరిగింది. గతంలో ఎన్నికలు ముందు ప్రతిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేసినటువంటి వన్నిరెడ్డి కులంలో ఉన్నటువంటి నాయకులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ అధినేతగా కొన్ని హామీలను ఇవ్వడం జరిగింది. యువ గళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ బాబు బండారుపల్లి, వెంకటాపురంలో వన్నెకుల క్షత్రియ సోదరులతో ఆత్మీయ కలయికని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వారికి రాజకీయంగా సముచిత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్సీ, దేవస్థానం చైర్మన్, తుడా చైర్మన్ రెండింటిలో ఏదో ఒక చైర్మన్ ని అవకాశమిస్తామని తెలిపారు. పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కులాన్ని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎంబీసీ గా ఆ కులాన్ని చేర్చే బాధ్యతను కూడా తీసుకుంటామని చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పెద్దలు పునరాలోచన చేసి వన్నెకుల క్షత్రియులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి,పార్టీ నాయకులు పేట బాలాజీ రెడ్డి, దొరై రాజు రెడ్డి,ముని రెడ్డి, సోయిండి.ఈశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మురళి, గంగిరెడ్డి, నాగరాజా, మస్తాన్ రెడ్డి,శివారెడ్డి, మునయ్య, మునిసుబ్బారెడ్డి, ఆనంద్ రెడ్డి, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## టిడిపి మాజీ ఉపాధ్యక్షులు బద్రి నారాయణకు టిడిపి నాయకుల ఘన నివాళి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త డీకే బద్రి నారాయణ శనివారం మృతి చెందారు. ఆదివారం అయన భౌతిక కాయాన్ని బీవీ రెడ్డి కాలనీలో వారి నివాసంలో టిడిపి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా.సి.ఆర్ రాజన్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చుడా చైర్మన్ కటారి హేమలత, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా కార్యనిర్వ కార్యదర్శి జయచంద్ర నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, తెలుగు యువత నాయకులు యువరాజ్, సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



# దేశ భద్రత కోసం త్రిసాయుధ దళాలు అందిస్తున్న సేవలు అనిర్వచనీయం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** దేశ భద్రత కోసం త్రిసాయుధ దళాలు అందిస్తున్న సేవలు అపూర్వమని, వారి త్యాగాలను స్మరించుకోవడానికి ఫ్లాగ్ డే ఎంతో ప్రాముఖ్యమైందని పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక కలెక్టర్ బంగ్లాలో ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి కె.వి రాఘవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంఘ ప్రతినిధులు, ఎన్సీసీ అధికారులు, ఎన్సీసీ క్యాడెట్లు, సైనిక్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం త్రి సాయుధ దళాలు అందిస్తున్న సేవలు అపూర్వమని, వారి త్యాగాలను స్మరించుకోవడానికి ఫ్లాగ్ డే ఎంతో ప్రాముఖ్యమైందని పేర్కొన్నారు. ఫ్లాగ్ డే నిధులు మాజీ సైనికులు వీరమరణం పొందిన సైనికుల కుటుంబాల సంక్షేమానికి వినియోగించ బడుతాయని ప్రజలు మరింతగా సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి కె.వి. రాఘవులు గారు మాట్లాడుతూ త్రి సాయుధ దళాలు దేశానికి గర్వకారణమని, వారి కుటుంబాలను నిలబెట్టడానికి సమాజం నుంచి అందుతున్న సహకారం అమూల్యమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం అనంతరం హుండీ డ్రైవ్‌ను జిల్లాలోని అన్ని విభాగాలు, సంస్థలు, విద్యాసంస్థల వరకు విస్తరించనున్నట్టు తెలిపారు.





# మా తీరప్రాంతాల భాదలు పట్టించుకోని పాలకులు, అధికారులు

### ఎన్నికల్లో హామీలు ఇస్తారు. చేసేది. లేదు. సొంత నిధులతో మరా మత్తులు చేపడుతున్న ముగ్గురు సర్పంచ్‌లు

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల కేంద్రంలోని తీర ప్రాంతాలు, కోరిడి, పెర్నాడు. దామరాయి. పంచాయి తీల సర్పంచ్‌ల ప్రజల భాదలు చూడలేక సుమారు. రూ.4లక్షలతో వర్షాలకు చిద్రమైన రోడ్డుకు ఆదివారం యంత్రాలతో మరా మత్తులు చేపట్టారు. సర్పంచ్‌లు ముక్త కంఠముతో మాట్లడుతూ గెలిచిన సర్పంచ్ లు ఇద్దరు తెలుగు దేశం ఒకరు కాంగ్రెస్. అభివృద్ది కోసం అందరం కలిసి ఈ యొక్క రోడ్డు కు కొంతలో కొంతైన రోడ్డు పడ్డ గుంటలు పూడ్చుకొంటున్నా ము. ఎన్నికల్లో వస్తారు. హామీలు ఇస్తారు. తరువాత పట్టించు కోరు. రోడ్డు సౌకర్యం కోసం పలుమార్లు జిల్లా కలిక్టర్‌కి పిర్యాదులు చేశాము. కాని మా భాదలు పట్టించు కోలేదుఇక పోతే మేము ప్రస్తుతం అధికారంలో ఉన్నాం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలతో దేశం పార్టీకి ఓట్లు వేశారు. కాని మమ్మలను పట్టించు కోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. అంతే కాకుండ ఇటీవల గ్రామాల అభివృద్ధిలో భాగంగా సూళ్లూరుపేట నియోజిక వర్గానికి 10 కోట్లు నిధులు మంజూరు చేశారు. పార్టీకోసం కష్ట పడ్డ పంచాయితీలలో మేము ఉన్నాం అన్న ధీమాలో ఉండి పోయాము.కాని మాకు మాత్రం ‘ ఒక్క వర్క కూడ మాకు రాలేదు. మా తీర ప్రాంతాల లోని వస్తున్న గ్రామాలకు ఇదొక్కటే రోడ్డు మార్గానే కూలీ. నాలికి పోయి రావాలి. అలాంటి రోడ్డు కోసం కొన్ని సంవత్సరాలుగా నాయుకుల . అధికారులచుట్టూ తిరుగుతూ నే ఉన్నాం. మా గ్రామాల పైన చవితి ప్రేమ తప్పా తల్లి ప్రేమ మాత్రం మా తీర ప్రాంతాల ప్రజలపై చూపించడం లేదని ఆ ముగ్గురు సర్పంచ్‌లు మరో సారీ ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక నేనా మమ్మలను గుర్తించి మాకు రోడ్డు కు నిధులు మంజారు. చేసి మాకు రోడ్డు సౌకర్యం కల్పిస్తారని ఆశిస్తున్నారు.

# నేడు కుప్పంలో పీజీఆర్ఎస్ వాయిదా

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. వచ్చే సోమవారం యథావిధిగా ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.



# దేవాలయ కూల్చివేతపై పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సి.బండపల్లి గ్రామంలో సుమారు 300 సంవత్సరాల పురాతన దేవాలయాన్ని అదే గ్రామానికి చెందిన కొందరు ఆదివారం కూల్చివేశారని రాళ్ళబూదుగూరు పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల కథనం మేరకు ప్రస్తుతమున్న దేవాలయాన్ని గ్రామస్తు లందరూ కలిసి 20 లక్షల రూపాయలతో పునర్ నిర్మాణాన్ని చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేశారు.

అంతేకాకుండా ప్రభుత్వం తరఫున కూడా దేవాలయ నిర్మాణానికి 25 రూపాయలు మంజూరుకు గాను ప్రతిపాదనలు పంపి సంబంధిత అధికారులు కూడా ఆలయ నిర్మాణానికి సర్వేలు నిర్వహించినట్టు తెలిపారు. ఇది ఇలా ఉండగా గ్రామంలోని కొందరు వారి స్వార్ధ రాజకీయాల కోసం గ్రామ పెద్దలను సంప్ర దించకుండా వారి సొంత నిర్ణయంతో దేవాలయాన్ని ఆదివారం కూల్చినట్టు తెలిపారు. ఈ సంఘటనను గ్రామ పెద్దలు గ్రామస్తులు తీవ్రంగా ఖండించి ఈ పనులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# మనిషిని సన్మార్గం వైపు నడిపించే ఆయుధం భగవద్గీత

### హెచ్డిపిపి కార్యదర్శి శ్రీ రఘునాథ్ విజేతలకు బహుమతులు ప్రదానం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

మానవ సమాజాన్ని సన్మార్గంలో నడిపే శక్తి భగవద్గీతకు ఉందని హెచ్డిపిపి కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ అన్నారు. టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత శ్లోకాల కంఠస్తం పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఆదివారం ఉదయం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కోణంలో మనిషి ఎలా జీవించాలో భగవద్గీత తెలియజేస్తుందన్నారు. చెడు మీద మంచి విజయం సాధించడమే గీతా సారాంశమన్నారు. చిన్న వయస్సులోనే భగవద్గీత శ్లోకాలను శాస్త్రబద్ధంగా పఠించడం, దానిలోని సందేశం అర్థం చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. అనంతరం గీతా జయంతి వేడుకలలో మొదటి విభాగం ప్రథమ బహుమతి కెపి ముకుంద, ద్వితీయ బహుమతి కేపీ తృతీయ బహుమతి ఎం వైష్ణవి పొందారు. రెండవ విభాగంలో డి.నిశాంత్ చక్రవర్తి, ఎం.జస్వంత్, ఎస్.నాగవేణి, మూడవ కేటగిరీలో పీహెచ్ వెంకటనారాయణ, ఎం.లహరి, ఎస్ ఉమా మహేశ్వరి బహుమతులు గెలుపొందారు. విజేతలకు హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ బహుమతులు ప్రదానం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 59 కేంద్రాలతోపాటు, చెన్నై, బెంగుళూరు నందు ఈ గీతా జయంతి వేడుకలను హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు జరిగాయి. దాదాపు 8500 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఆముదాల మురళి, కేటివి రాఘవన్, సునీత తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలను హెచ్‌డిపిపి కార్యదర్శి సన్మానించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా హెడ్డిపిపి ఏఈఓ సి.సత్యనారాయణ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కోకిల, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు కాణిపాకం ఆలయ పాలక మండలి సమావేశం

**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ పాలక మండలి సమావేశం ఈనెల 8 వతేది సోమవారం ఉదయం 10 గంటలకు కార్యనిర్వహణాధికారి పరిపాలనా సవేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ ఒక ప్రకటనలో కోరారు. ఆలయ పాలక మండలి సభ్యులు అందురు సకాలంలో పాల్గొని సమావేశాన్ని విజయ వంతం చేయాలని ఆలయ ఈఓ విజ్ఞప్తి చేశారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబం ధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు నన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీఓవిడాట్ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.



ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్స్అప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులందరికీ పెన్షన్ వర్తింపజేయాలి




**గూడూరు, మేజర్ న్యూస్** ఆర్టీసీలో పదవీ విరమణ చేసిన కార్మికులందరికీ వర్తింపజేయాలని ఒకే పెన్షన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె గంగాధర్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు గూడూరు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవన ము నందు రెండవ మహాసభ నిర్వహించారు. ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గూడూరు డివిజన్ అధ్యక్షులు బివి రమణయ్య అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.గంగాధర్ పాల్గొన్నారు. గూడూరు డివిజన్ సమస్యల పైన కార్యదర్శి కె.వి నారాయణ మాట్లాడుతూ గూడూరు డివిజన్ లో పెన్షనర్లు అనుభవిస్తున్న సమస్యల గురించి చర్చించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె గంగాధర్ మాట్లాడుతూ పెన్షనర్లు అనుభవిస్తున్న బాధలను గురించి ప్రతినిత్యం పోరాటం చేయుట గురించి తెలియజేశారు. 1-9-2014 ముందు రిటైర్డ్ కాబడిన ఇపిఎస్-95 పెన్షన్స్ పొందుతున్న వారందరికీ ప్రైమరీ పెన్షన్ సక్రమంగా అమలు జరపాలని తెలియజేశారు. ఇ.పి.ఎస్. పెన్షన్ రూ.9000/లు మరియు డి.ఏ సాధన, చట్టపకారం గ్రాడ్యుయటి సాధన, రిటైర్మెంట్ కార్మికులందరికీ తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ పథకాలు వర్తింపజేయాలన్నారు. ప్రైమరీ పెన్షన్ కొరకు డబ్బులు చెల్లించినప్పటికీ నవంబర్ నుండి హైయ్యర్ పెన్షన్ చెల్లించకుండా ఉన్నందున అప్పులు తెచ్చి డబ్బులు కట్టి అనుభవిస్తున్న బాధల గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా జి.జె.గోపి, గౌరవ సలహాదారుగా ఎం.శేషయ్య, అధ్యక్షులుగా బివి రమణయ్య, ఉపాధ్యక్షులు ఎస్.రత్నం, ఉదయ భాస్కర్, డి తిరుపాలు, కె వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కెవి నారాయణరావు, సహాయ కార్యదర్శి కె రాజయ్య, పి మనోహరం, నాగూరయ్యా, టి విజయలక్ష్మి, ట్రెజరర్ గా వై హరినాథ్, కమిటీ సభ్యులు సిహెచ్ పెంచలయ్య, కె తిరుపతమ్మ, కె రమణమ్మ, విగిరి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా కార్యదర్శి ఎంఆర్ రెడ్డి, గౌరవ సలహాదారులు శంకరయ్య, చంద్రమౌళి, విపి నరసింహారెడ్డి, రామసుబ్బయ్య, తిరుపతి డివిజన్ రాష్ట్ర కార్యదర్శి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆర్థిక ఆరోగ్య సమస్యలపై
# ప్రభుత్వం వెంటనే స్పందించాలి



**పలమనేరు మేజర్ న్యూస్**
స్థానిక పెన్షనర్ల సంఘ కార్యాలయం నందు ఆదివారం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రత్నారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీలు గురించి చర్చించారు. 17-12-2025న జరగబోయే జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా మన సంఘంలో 80 సంవత్సరాలు నిండిన సీనియర్ సభ్యులు ముగ్గురు పేర్లను సూచించారు. వారిని సన్మానించాలని తెలిపారు. జనవరి,ఫిబ్రవరి, నెలలో సభ్యుల లైఫ్ సర్టిఫికెట్లు గురించి తెలియజేశారు. సంఘం వాట్సాప్ గ్రూప్ లో ఉండే సభ్యులకు స్పందించాలన్నారు. కొత్తగా చేరిన సభ్యులు చంద్రశేఖర్ కు ఆహ్వానం పలికారు. కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ 70,75 సంవత్సరాలు పూర్తి అయిన సభ్యులు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ ప్రభుత్వం స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పెన్షనర్లకు అన్ని రకాల వ్యాధులకు నగదు రహిత వైద్యం చేయాలన్నారు. రియంబర్స్మెంట్ విధానంలో బిల్లులు అందేలోపు సభ్యులు చనిపోవడం వారసులు లేకపోవడం వల్ల తీవ్ర నష్టం వాటి ఎళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ దవనముని, దొరస్వామి, ఉన్మడి, గోవిందరాజులు, సూర్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, పాండురంగయ్య, శ్యామ్ రాజ్, రాజన్న, నాగప్ప, మాసలమని, రాజారెడ్డి, రామచంద్రయ్య, వెంకటరమణ, శేఖర్, బాబు సాహెబ్, రషీద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.